
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ తదితరులు


ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు ఉగాది శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ తదితరులు


ఫిలింనగర్ ఎమ్మార్సీ కాలనీ ఆలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్


పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు


ఫిలింనగర్ దైవసన్నిధానంలో పంచాంగ శ్రవణానికి హాజరైన సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ దంపతులు

ఘనంగా ఉగాది వేడుకలు


శ్రీనగర్‌కాలనీలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ఉదయం 3గంటలకు ప్రత్యేక అభిషేకం చేశారు. భక్తుల దర్శనానికి అనుమతించారు. భక్తుల రద్దీ తీవ్రంగా ఉండడంతో ముఖ దర్శనం అమలు చేశారు.

● శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి పంచాంగ శ్రవణం చేశారు.

ఫిలింనగర్ దైవసన్నిధానం పంచాంగ శ్రవణానికి సినీ ప్రముఖులు హాజరయ్యారు. సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణను సన్మానించారు. ఫిలింనగర్ ఎమ్మార్సీ కాలనీ ఆలయంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిలింనగర్ 18బస్తీ అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, కాటూరి రమేష్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి బీఆర్ఎస్ కార్యకర్తలు ఉగాది శుభాకాంక్షలు చెప్పారు.

మధురానగర్‌లో..

వెంగళరావునగర్: మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాల్‌లో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగాయి. ప్రముఖ పంచాంగ శ్రవణ ఉపన్యాసకులు సీహెచ్‌వీ అనంత్ కొత్త సంవత్సర పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు కోడె సాంబశివరావు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రాజు, కోశాధికారి ఉప్పలయ్య, సమితి మాజీ అధ్యక్షుడు విశ్వప్రకాశ్, సంక్షేమ సమితి ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. మధురానగర్ సంక్షేమ సమితి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దాతలు కట్టా పుల్లారావు, బండారి పెంటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో...

మాదాపూర్: మాదాపూర్ శిల్పారామంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. సంపాదకులు, జ్యోతిష్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య సాగి కమలాకర శర్మ క్రోధి నామ సంవత్సర 'పంచాంగ శ్రవణం' చేశారు. స్పెషల్ ఆఫీసర్ జీ.కిషన్‌రావు పంచాంగ కర్త శ్రీసాగి కమలాకర శర్మను సత్కరించారు. డాక్టర్ హిమబిందు కనోజ్ శిష్య బృందం 'జునితు శోభ' కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శన అలరించింది. ఉజ్వల, సోనా, వేదజ్ఞ, హాసిని, మేఘన పాల్గొన్నారు.

రామాంజనేయ స్వామి దేవస్థానంలో...

పంజాగుట్ట: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఉగాది, వసంత నవరాత్రి, శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. రామాంజనేయ స్వామికి అభిషేకం, హనుమత సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామికి నిత్య పూజలు జరిగాయి. అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

షిర్డీ సాయిరాం సంస్థానంలో..

వెంగళరావునగర్ కాలనీలోని షిర్డీ సాయిరాం సంస్థానంలో ఉగాది, శ్రీరామనవమి వసంత నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కారంపూడి వెంకటచెన్న కేశవచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. రామనవమి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ సూర్యప్రకాష్, గౌరవ అధ్యక్షుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘురాములు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్: ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో పంచాంగ శ్రవణం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్ఎన్‌సీసీ అధ్యక్షుడు ఆది శేషగిరి రావు, ఉపాధ్యక్షుడు టిరంగారావు, కార్యదర్శి ముళ్లపూడి మోహన్, సంయుక్త కార్యదర్శి పెద్ది రాజు, ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, కాజా సూర్యనారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

సనత్‌నగర్: సనత్‌నగర్ జెక్ కాలనీలో ఆకెళ్ల సుబ్రహ్మణ్యశర్మ పంచాంగ శ్రవణం చేసి, రాశి ఫలాల గురించి వివరించారు. కార్యక్రమంలో సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ మల్లు ప్రసాద్, డి.రాజశేఖర్ చందు, సీహెచ్ అనాథస్ రెడ్డి, ఎస్వై వెంకటేశ్వర్లు, ఆర్.సుబ్బారావు, డీఎస్ రావు, ఏవీకే విశ్వనాథ్ రాజు, ప్రసాద్ రాజు, లక్ష్మారెడ్డి, ఎం.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

'సమాజ నిర్మాణానికి కృషి'

ఖైరతాబాద్: దేశ పరమ వైభవస్థితిని కాంక్షిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం తమ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణం, తద్వార సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఖైరతాబాద్ నగర సంఘచాలకుడు మధురాంరెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన ఉగాది వేడుకలో మధురాంరెడ్డి మాట్లాడారు. భాగ్యనగర్ విభాగ్ పర్యావరణ ప్రముఖ్ పాండురంగ విఠల్, సరస్వతీ విద్యాపీఠం క్షేత్ర సంఘటనా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూల్ డ్రింక్స్ మానండి.. సహజ పానియాలు తాగండి


కృష్ణకాంత్ పార్కు ద్వారం వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు

పంజాగుట్ట, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): నేటి తరానికి కూల్‌డ్రింక్స్ రూపంలో పెను ముప్పు వచ్చి పడిందని, యువత కూల్ డ్రింక్స్‌కు అలవాటుపడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత ప్రొఫెసర్ వెనిగళ్ల రాంబాబు అన్నారు. ఆరోగ్యానికి హానిచేసే కూల్ డ్రింక్స్‌ను మానేయాలని కోరారు. ప్రకృతి సిద్ధంగా తయారైన సహజ పానీయాలను తాగాలని ఆయన సూచించారు. జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం కృష్ణకాంత్ పార్క్ ప్రధాన ద్వారం వద్ద ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కూల్ డ్రింక్స్‌లో ఆరోగ్యానికి హాని చేసే అనేక పదార్థాలు ఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మధురానగర్ సంక్షేమ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ విజయవాణి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సీహెచ్. చంద్రశేఖరరావు, జేవీవీ జూబ్లీహిల్స్‌జోన్ అధ్యక్షుడు, సైంటిస్ట్ ఎస్.రవి, వై.యాదగిరి, ఎస్.జితిన్ ప్రసాద్, ప్రేమ్, భిక్షపతి పాల్గొన్నారు.


నాటిక ప్రదర్శనలో కళాకారులు

ఉగాది నాటకోత్సవాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ ఫిలించాంబర్ ఆవరణలో రామానాయుడు కళామండపంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రతియేటా నిర్వహించే రంగస్థల నాటకోత్సవాలు మంగళవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ నాటకోత్సవాల్లో భాగంగా తొలిరోజు గుణనిధి నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీకృష్ణుడిగా ఎ.కోటేశ్వర్‌రావు, అర్జునుడిగా నంది అవార్డు గ్రహీత మంగాదేవి నర్తించారు. శ్రీనాథ కవిసార్వభౌమ కాశీఖండం మూలకథ నుంచి సేకరించిన కథతో కొట్టే వెంకటాచార్యులు నాటక రచన చేశారు. గుణనిధిగా వెంకట సాయిచంద్, యజ్ఞ దత్తుడిగా కొట్టే వెంకటాచార్యులు, మార్తండవర్మగా మంతోజు సాళ్వాచారి, మతిమంతుడిగా ప్రసాదరాయ శాస్త్రి కోరుకొండ, విశారదుడిగా జంగయ్యగౌడ్ తదితరులు నటించారు. కాగా ఈ నాటికకు హార్మోనియం అబ్బూరి వెంకటస్వామి, కీబోర్డు సిహెచ్. వెంకటరావు, డోలక్ వి. బ్రహ్మి, దర్శకత్వం రాజనాల సత్య సహకారం అందించచారు. ఈ నాటికను ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ, నిర్వాహకులు పొత్తూరి వెంకట సుబ్బారావు హాజరై వీక్షించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన కళాభిమానుల మధ్య కళాకారులు ఉత్సాహంగా నాటికను ప్రదర్శించారు.


జెక్ కాలనీలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో కోట నీలిమ, డాక్టర్ మల్లు ప్రసాద్


శ్రీనగర్‌కాలనీ ఆలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు


మధురానగర్‌లో పంచాంగ శ్రవణ ఉపన్యాసకులు సీహెచ్.వి.అనంత్‌ను సన్మానిస్తున్న సంక్షేమ సమితి ప్రతినిధులు


పంచాంగ శ్రవణం చేస్తున్న శివాలయం అర్చకుడు మురళీధర్‌శర్మ


ఎర్రగడ్డలో విజయలక్ష్మి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు


క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో శివలింగానికి గంధంతో ప్రత్యేక అలంకరణ - సనత్‌నగర్ (ఆంధ్రజ్యోతి)

పెళ్లి చేసుకుంటానని.. డబ్బు తీసుకొని మోసం

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): ప్రేమించానని... పెళ్లి చేసుకుంటానని... నమ్మించి డబ్బు తీసుకొని యువతిని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణానగర్‌కు చెందిన మహిళ స్థానికంగా ఉండే ఓ షోరూంలో పనిచేస్తుండగా 2018లో సతీష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజులకు ఇద్దరూ సెల్‌ఫోన్ నెంబర్లు మార్చుకున్నారు. అదే ఏడాది చివరిలో సతీష్ ప్రేమిస్తున్నానని... పెళ్లి చేసుకుంటానని... నమ్మించాడు. ఇద్దరూ తరుచూ కలిసి తిరిగేవారు. 2022లో వ్యాపార నిమిత్తం కర్ణాటక వెళ్తున్నట్టు చెప్పి సతీష్ వెళ్లిపోయాడు. గతేడాది ఫోన్ చేసి తాను మరొకరిని పెళ్లి చేసుకుంటున్నట్టు చెప్పాడు. ఆమె ఎంత బతిమాలినా ఒప్పుకోలేదు. దీంతో బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించింది. పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతో పాటు రూ.1.50లక్ష తీసుకున్నాడని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): మద్యంతాగి వాహనం నడిపాడు.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించి హంగామా సృష్టించిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. టోలిచౌకీ ట్రాఫిక్ ఎస్ఐ ప్రేంరాజ్ ఈనెల 8న టోలిచౌకిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి తనిఖీలు జరుగుతున్న యాభై మీటర్లకు ముందే వాహనం ఆపాడు. పోలీసులు గమనించి అతడి వద్దకు వెళ్లి శ్వాసపరీక్ష చేసేందుకు ప్రయత్నించగా సహకరించలేదు. హంగామా సృష్టించాడు. అతడి వాహనం నెంబర్ తనిఖీ చేయగా గతంలో రాష్ డ్రైవింగ్ కేసులు ఉన్నట్టు తేలింది. పేరు, వివరాలు అడిగితే సహకరించకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించాడు. దీంతో ఎస్ఐ 100డయల్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా ఫిలింనగర్ పోలీసులు అక్కడికి చేరుకొని వాహన దారుడిని అదుపులోకి తీసుకున్నారు. శ్వాస పరీక్ష చేయగా మద్యం తాగినట్టు తేలింది. విధులకు ఆటంకం కలిగించినందుకు అతడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బులు అడిగినందుకు దాడి చేసిన వృద్ధుడు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): పండ్లు అప్పుగా తీసుకుని డబ్బులు అడిగినందుకు దాడికి పాల్పడిన వృద్ధుడిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కార్మికనగర్‌కు చెందిన మహ్మద్ అజార్ పండ్ల వ్యాపారి. మూడు రోజుల క్రితం అబ్దుల్ నవీద్(62) పండ్లు తీసుకొని వెంటనే డబ్బులు ఇస్తానని చెప్పి వెళ్లాడు. ఈనెల 8న మధ్యాహ్నం 1.40 గంటలకు కార్మికనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న కేఫ్‌లో అబ్దుల్ నవీద్ కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో అక్కడకు వెళ్లిన అజార్ డబ్బులు అడుగగా... డబ్బులు ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ.. అజార్‌పై ఆ వృద్ధుడు దాడి చేసి అంతటితో ఆగకుండా పక్కనే ఉన్న పండ్ల దుకాణంలో చాకు తీసుకొచ్చి అజార్ భుజాలపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. దీంతో అజార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైంది. రహ్మత్‌నగర్‌లో నివాసముండే సునీల్ కుమార్ ఆర్టీసీ ఉద్యోగి. ఈ నెల 8న సాయంత్రం 7నుంచి అతడి కుమార్తె కనిపించడం లేదని, ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తుందని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో నిద్రించే స్థలం కోసం గొడవ

● ఘర్షణలో ఒకరి మృతి


కామ్‌సింగ్ మృతదేహం

పహాడిషరీఫ్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ కాలనీలోని పోచమ్మ ఆలయంలో నిద్రించే స్థలం కోసం జరిగిన గొడవలో ఓ వ్యక్తి మరణించాడు. మహారాష్ట్రకు చెందిన కామ్‌సింగ్ కూలి పనిచేస్తుంటాడు. సోమవారం అర్ధరాత్రి శ్రీరామ్ కాలనీలోని పోచమ్మ ఆలయం వద్ద నిద్రపోతున్నాడు. అదే కాలనీకి చెందిన కూలి పనులు చేసే నేనావత్ రోజూ రాత్రి సమయంలో పోచమ్మ ఆలయంలో నిద్రపోతాడు. తాను నిద్రపోయే స్థలంలో సోమవారం రాత్రి కామ్‌సింగ్ పడుకోవడంతో ఆగ్రహం చెందాడు. అక్కడినుంచి వెళ్లిపోవాలని కోరాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపంతో నేనావత్ పక్కన ఉన్న కర్ర తీసుకొని కామ్‌సింగ్ తలపై కొట్టాడు. తీవ్ర గాయం కావడంతో కామ్‌సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పహాడిషరీఫ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భాస్కర్ తెలిపారు.

చట్టసభల్లో క్రైస్తవుల ప్రాతినిధ్యం పెంచేందుకు కృషి

● దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లలో పోటీ ● నేషనల్ క్రిస్టియన్ బోర్డ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌సీబీ అధ్యక్షుడు జాన్ మాస్క్

పంజాగుట్ట, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): చట్టసభల్లో క్రైస్తవుల ప్రాతినిధ్యం పెంచేందుకు కృషి చేస్తామని నేషనల్ క్రిస్టియన్ బోర్డ్(ఎన్‌సీబీ) అధ్యక్షుడు జాన్ మాస్క్ తెలిపారు. మంగళవారం ఎర్రమంజిల్‌లోని హోటల్ మెర్క్యూరిలో క్రిస్టియన్ మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పాస్టర్లపై అక్రమ కేసులు, పరిష్కారమార్గాలపై చర్చించారు. ఈసందర్భంగా జాన్ మాస్క్ మాట్లాడుతూ మణిపూర్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో క్రైస్తవులపై తీవ్రమైన దాడులు జరిగినా ఏ ఒక్క రాజకీయ పార్టీ ప్రశ్నించలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో దేశ వ్యాప్తంగా 400కు పైగా సీట్లలో పోటీచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్రైస్తవులపై దాడులు అరికట్టడంతో పాటు క్రైస్తవ ఆస్తుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, ప్రతి రాష్ట్రంలో క్రైస్తవ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, పాస్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, క్రిస్టియన్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు పీటర్, జాన్ వెస్లీ, నవీన్ కుమార్, సురేష్, జాషువా సామెల్, డేవిడ్ మార్క్, కాశి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బోరబండ బస్టాఫ్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

ఇఫ్తార్‌తో ప్రేమపూర్వక కలయిక

బోరబండ, ఏప్రిల్ 9(ఆంధ్ర జ్యోతి): రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య ప్రేమపూర్వక కలయిక ఏర్పడుతుందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్సార్టీ నగర్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

● సోషల్ మీడియా వర్కర్ వజీర్‌పాష ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్‌కు పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కాసుల మహేష్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, మహేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నారెడ్డి

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): సంక్షేమ సంఘాలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి అన్నారు. మంగళవారం రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా స్నేహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్, జెన్నీఫర్, సతీష్, స్వప్న ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ నటులు బాబు, నిర్వాహకులు, నాయకులు శ్రీ కిరణ్, పద్మప్రియ, గూడూరు శ్రీధర్‌రెడ్డి, చింతపల్లి శోభారెడ్డి, దూడల సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని అందాలు


లోటస్‌పాండ్‌లోని సరస్సు

- వేసవిలో కూడా చల్లటి గాలి
- ఆహ్లాదంగా లోటస్ పాండ్ పార్క్
- ప్రవేశం ఉచితం

ఎత్తైన కొండలు... వాటిని ఆనుకొని నిర్మించబడ్డ ఇళ్లు.. వీటికి సరిగ్గా మధ్యలో నీటి కొలను.. చుట్టూ పచ్చని చెట్లు.. ఎటు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణమే కనిపిస్తుంది. ఇదేదో హిల్ స్టేషన్ అనుకునేలా ఉంది. ఇది నగరం నడిబొడ్డున ఉన్న లోటస్ పాండ్ పార్క్ అందాలు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-12 ఎమ్మెల్యే కాలనీలో ఉన్న లోటస్ పాండ్ పచ్చటి వాతావరణాన్ని నెలవుగా మారుతోంది. మండు వేసవిలో కూడా ఇక్కడి వాతావరణం చల్లగా ఉంటుంది. ప్రకృతి అందాలు ఆస్వాదించేందుకు ఎంతో మంది సందర్శకులు ఇక్కడకు వస్తుంటారు. చుట్టూ ఖరీదైన భవంతులు వాటికిమధ్యలో అందంగా కనిపించే ఈ పార్కు బంజారాహిల్స్‌కు మరింత అందాలను తెచ్చిపెడుతుంది.

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఒకప్పుడు కొండ చరియల ప్రాంతం. ముఖ్యంగా ఎమ్మెల్యే కాలనీలో ప్రస్తుతం పార్కు ఉన్న ప్రాంతంలో చుట్టూ ఎత్తైన గుట్టలు ఉండేవి. వర్షం పడినప్పుడు ఆ గుట్టల మీది నుంచి నీటితో ఇక్కడ కొలను ఏర్పడింది. కొండలను ఆనుకొని అందమైన భవంతులు నిర్మాణం అయ్యాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొలను చుట్టూ ఓ పార్కు అభివృద్ధి చేయాలని అప్పటి పాలకులు నిర్ణయించారు. దాదాపు 30 ఎకరాల స్థలం సేకరించారు. 1999లో పార్కు పనులు మొదలయ్యాయి. 2001లో దీన్ని సందర్శకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. చలికాలం మొదలు కాగానే కొలనులో తామర పువ్వులు అధికంగా పూస్తుండడం గమనించి జీహెచ్ఎంసీ ఈ పార్కుకు లోటస్ పాండ్ అని నామకరణం చేసింది.


సేద తీరేందుకు ఏర్పాటు చేసిన షెడ్డు,


అందమైన వాకింగ్ ట్రాక్

ప్రకృతి సోయగం

పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఇక్కడ సకల సదుపాయాలు కల్పించారు. పర్యావరణానికి ఏ మాత్రం ఆటంకం వాటిల్లకుండా ఉన్న సహజ వనరులను పచ్చని లోగిళ్లుగా మార్చారు. వాకర్స్ కోసం 1.2కిలో మీటర్ల పొడవు వాకింగ్ పాత్ ఏర్పాటు చేశారు. వాకింగ్‌పాత్‌కు రెండు వైపులా పచ్చటి చెట్లు ఆహ్లాదాన్ని ఇస్తుంటాయి. అడవికి వెళ్లిన అనుభూతిని పంచుతుంది. మధ్య మధ్యలో చెక్క బ్రిడ్జిలు, కర్రలతో తయారు చేసిన షెడ్లు వంటి పార్కుకు అదనపు అందాలను తెచ్చి పెడుతున్నాయి. వర్షపు నీటితోనే కొలను నింపుతారు. వేసవిలో కూడా నీరు అలాగే ఉంటుంది. వర్ష కాలం పూర్తయిన తరువాత పార్కు అందాలు మరింత అద్భుతంగా ఉంటాయని సందర్శకులు చెబుతున్నారు. పార్కు చివరలో గుబురు గుబురు చెట్లతో చిట్టడివి వచ్చిన అనుభూతి కలుగుతుందంటే ఆశ్చర్యపోనవసరం లేదు.

ఎలా చేరుకోవాలంటే

లోటస్‌పాండ్‌కు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ మీదుగా వెళ్లవచ్చు. బస్సులో ఎమ్మెల్యే కాలనీ వరకు వచ్చి అక్కడినుంచి కొద్ది దూరం వెళ్తే పార్క్‌కు చేరుకోవచ్చు. రోజూ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పార్క్ తెరిచి ఉంటుంది. ప్రవేశ రుసుము ఉచితం. ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేసుకునే వసతి ఉంది.

వలస పక్షులు ఇక్కడకు వస్తుంటాయి

సీజన్ బట్టి వలస పక్షులు పార్కుకు వస్తుంటాయి. నీటి కొలను వద్ద చెట్లపై సేద తీరుతుంటాయి. లిటిల్ గ్రెబి, కామన్ కూట్, వైట్ వాగ్‌టైల్, లిటిల్ ఎగ్రెట్, పైడ్ కింగ్ ఫిషర్, కామన్‌మూన్‌హెన్, సన్ బర్డ్ తదితర జాతుల పక్షులు కనువిందు చేస్తుంటాయి. అంతేకాదు వేప, కస్టర్ ఆపిల్, బాంబూ, సింగపూరే చెర్రి, ఆస్ట్రేలియన్ తుమ్మ వంటి చెట్లు ఇక్కడ కనిపిస్తాయి. చెట్లు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ జీహెచ్ఎంసీ బోర్డులు ఏర్పాటు చేసింది.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364


టీచర్స్ కాలనీలో చలివేంద్రం ప్రారంభిస్తున్న భిక్షపతి రెడ్డి

చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి) : టీచర్స్ కాలనీ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు శ్రీగణేశ్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రంను టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ బిక్షపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీగణేశ్ ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఆయనకి ఎల్లప్పుడూ కాలనీవాసులు రుణపడి ఉంటామని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రేపల్లె వెంకటేష్, కాలనీ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం

● బానుక మల్లికార్జున్

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌కు జరిగే ఉప ఎన్నికలో బీజేపీ తరఫున పోటీచేసే అభ్యర్థితో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్, సికింద్రాబాద్ జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఈమేరకు కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి భావన కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేరే పార్టీ నుంచి వచ్చిన శ్రీగణేశ్‌కు బీజేపీ అన్ని రకాలుగా ఆదరించిందని, అయినప్పటికీ అతను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ మారారని వారు విమర్శించారు. తన స్వార్థ రాజకీయాల కోసం ఎంతటి పనైనా చేస్తాడని అన్నారు.

ఆలయంలో నిద్రించే స్థలం విషయమై గొడవ : ఒకరి మృతి


కామ్‌సింగ్ మృతదేహం

పహాడి షరీఫ్ ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామ కాలనీలోని పోచమ్మ ఆలయంలో నిద్రించే స్థలం కోసం జరిగిన గొడవలో ఓ వ్యక్తి మరణించాడు. మహారాష్ట్రకు చెందిన కామ్‌సింగ్ కూలి పనిచేస్తుంటాడు. సోమవారం అర్ధరాత్రి శ్రీరామ్ కాలనీలోని పోచమ్మ ఆలయం వద్ద నిద్రపోతున్నాడు. అదే కాలనీకి చెందిన కూలి పనులు చేసే నేనావత్ రేజూ రాత్రి సమయంలో పోచమ్మ ఆలయంలో నిద్రపోతాడు. తాను నిద్రపోయే స్థలంలో సోమవారం రాత్రి కామ్‌సింగ్ పడుకోవడంతో ఆగ్రహం చెందాడు. అక్కడినుంచి వెళ్లిపోవాలని కోరాడు. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపంతో నేనావత్ పక్కన ఉన్న కర్ర తీసుకొని కామ్‌సింగ్ తలపై కొట్టాడు. తీవ్రగాయం కావడంతో కామ్‌సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పహాడిషరీఫ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై భాస్కర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


సత్య భాస్కర్ రెడ్డి (ఫైల్)

ఉప్పల్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్‌లో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. రామంతాపూర్ పీఎస్ కాలనీకి చెందిన సత్యభాస్కర్‌రెడ్డి (34) ప్రైవేట్ ఉద్యోగి. సోమవారం సాయంత్రం స్నేహితుడ్ని కలిసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్లి అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఇంటికి వస్తుండగా రామంతాపూర్ టీవీ స్టూడియో శివాజీ విగ్రహం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కిందపడ్డాడు. తీవ్రగాయాలైన సత్యభాస్కర్‌రెడ్డిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అత్యాచారయత్నం యువకుడిపై పోక్సో కేసు నమోదు

మారేడుపల్లి, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో నిద్రపోతున్న ఓ పదిహేడేళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన యువకుడిపై కార్ఖానా పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం.. కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కుటుంబం అద్దెకు ఉంటుంది. ఆ కుటుంబంలోని బాలిక తల్లిదండ్రులతో కలిసి నిద్రిస్తుండగా ఇంటి యజమాని కొడుకు భాను (25) సోమవారం అర్ధరాత్రి దాటాక ఇంట్లోకి ప్రవేశించి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి, అత్యాచారయత్నానికి పాల్పడటంతో ఆమె అరిచింది. దీంతో కుటుంబ సభ్యులు వచ్చి యువకుడిని పట్టుకునేందుకు ప్రయత్నించేలోపే పరారయ్యాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు కార్ఖానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విషయాలు పరిశీలించి వివరాలను సేకరించారు. భాను మద్యం సేవిస్తూ తిరుగుతాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సహజ పానీయాలకే ప్రాధాన్యం ఇవ్వండి: జేవీవీ

కుషాయిగూడ, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండగ పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక మంగళవారం ఈసీఐఎల్ చౌరస్తాలో 'ఉగాది పచ్చడి పంపిణీ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కూల్ డ్రింక్స్ మానేద్దాం-సహజ పానీయాలే తాగుదాం అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య విషయాలను వివరించారు. ఇంట్లోనే తయారు చేసుకొని నిమ్మరసం, మజ్జిగ, షర్బత్, రాగి జావతో పాటు వివిధ రకాల పండ్ల రసాలను తాగాలని విజ్ఞప్తి చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు ఎం.శ్రీనివాస్, పి.నాగరాజు, టి.శ్రీనివాస్, జెన్నీ, సి.ఎస్.శేష, దుర్గాచారి, బసవ పున్నయ్య, సోమయచారి, వెంకయ్య, నాగేశ్వర రావు, కరుణాకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, శివప్రసాద్, తాహీర్ షేక్, చౌదరి, శ్రవణ్, నరసింహులు, కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు పంచాంగం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ తదితరులు


దత్తాత్రేయస్వామి ఆలయంలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అర్చకులు


మారేడుపల్లిలో పంచాంగ శ్రవణం చేస్తున్న నిర్మలరామనాథ శర్మ సిద్ధాంతి


సర్వసుఖి కాలనీలో ప్రత్యేక అలంకరణలో సీతారాములవారు


మహాత్మా గాంధీనగర్‌లో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు పెద్దాల నరసింహ యాదవ్

భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

సికింద్రాబాద్, సనత్‌నత్‌నగర్ డివిజన్లలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిలకలగూడ బాలాంజనేయస్వామి ఆలయం, కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయం నామాలగుండు వీరాంజనేయస్వామి ఆలయం, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, సీతాఫల్‌మండి రామాలింగేశ్వరస్వామి ఆలయం, మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయం, బౌద్ధనగర్ రామాలయం, కనకదుర్గ ఆలయం, సీతాఫల్‌మండి దత్తాత్రేయస్వామి ఆలయం, శ్రీనివాసనగర్ గోదా సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూలవిరాట్ స్వాములను ప్రత్యేక పుష్పాలతో అలకరించారు. ఆయా ఆలయాల్లో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, నాయకులు జి.చంద్రశేఖర్, నవీన్, రవి, బెజ్జంకి రాజేశ్ తదితరులు సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపి పంచాంగంను అందజేశారు.

– సికింద్రాబాద్, సనత్‌నగర్ జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)

వేప పువ్వుకి డిమాండ్

ఉగాది పచ్చడిలో ఉపయోగించే వేప పువ్వుకి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రెండు మూడు రెబ్బలు కట్టలుగా కట్టి 30 నుంచి 50 రుపాయలకి అమ్మకాలు సాగించారు. ఆంధ్రజ్యోతి విచారించగా గత రెండు మూడు సంవత్సరాలుగా వేప చెట్లకి వ్యాధి సోకటం వల్ల చెట్లు ఎండిపోయి, పూత సరిగా రావడంలేదని మార్కెట్‌లో ఓ వ్యాపారి తెలిపాడు. తెలుగువారు వేపని సర్వరోగ నివారిణిగా భావించి వేప అంతరించిపోకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిది. – చిలకలగూడ,ఆంధ్రజ్యోతి


చిన్నారులకు ఉగాది పచ్చడి అందిస్తున్న మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి


శ్రీలంక బస్తీలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న నివేదిత


బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన ఉగాది వేడుకలలో ప్రసాదాలు పంచుతున్న జంపన ప్రతాప్


జెక్ కాలనీలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న కోట నీలిమ, డాక్టర్ మల్లుప్రసాద్ తదితరులు


బొల్లారం డౌటన్ బజార్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో ఉగాది వేడుకల్లో ఈఓ. మహేందర్ రెడ్డి

కాంగ్రెస్ గూటికి చేరేందుకు జంపన సిద్ధం!

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంగళవారం సాయంత్రం బోయిన్‌పల్లిలోని జంపన ప్రతాప్ నివాసానికి చేరుకుని ఆయనతో మంతనాలు జరిపారు.


జంపన ప్రతాప్ ఇంటికి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు, రాఘవరెడ్డి

గత కొన్ని రోజులుగా అన్ని పార్టీలకు దూరంగా ఉంటూ కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జంపన ప్రతాప్‌ను కాంగ్రెస్ పార్టీకి తన సేవలు అవసరమని పార్టీ పెద్దలు మంతనాలు జరిపారు. దీంతో సానుకూలంగా ఉన్నట్లు గుర్తించిన పార్టీ అధిష్టానం జంపన ప్రతాప్‌ను పార్టీలోకి ఆహ్వానించడానికి మైనంపల్లి హన్మంతరావును రంగంలోకి దింపింది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరడానికి మహూర్తం ఖరారైనట్లు మైనంపల్లి హన్మంతరావు ప్రకటించారు. ఈ విషయం తెలుసుకున్న జంపన ప్రతాప్ అనుచరులు, అభిమానులు ఆయన నివాసానికి తరలిరావడంతో న్యూసిటీ కాలనీలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులపైన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిపైన ఆయన ఘాటు విమర్శలు చేశారు. అంతేకాకుండా తప్పుచేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు. కార్యక్రమంలో సామల రాఘవరెడ్డి, దండుగుల యాదగిరి, ఆనంద్ బాబు, నందకిషోర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్, బాబు, యర్ర బాబు, మాల్యాద్రి, కిషోర్‌లతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు ప్రమోద్‌కుమార్, ఖదీరవన్

సికింద్రాబాద్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బీ.ఏ.ప్రమోద్‌కుమార్, ఖదీరవన్ రాజగోపాల్‌లు కాంగ్రెస్ గూటికి చేరారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేశ్ ఆధ్వర్యంలో ఆదివారం మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు, మల్కాజగిరి లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ ఉపఎన్నికల్లో, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో హస్తం పార్టీ విజయానికి సమిష్టి కృషి చేయాలని వారికి మైనంపల్లి హన్మంతరావు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు వి.జైప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాగీరు ఆనంద్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం మంగళవారం బోయిన్‌పల్లిలోని మహేశ్వర్‌రెడ్డి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు ఒకటోవార్డుకు సంబంధించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికలో అనుసరించవలసిన వ్యూహాలపై చర్చించుకున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం పార్టీ ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఓటర్లను తమ వైపునకు తిప్పుకోవాలో దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ మారేవారిని పట్టించుకోకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సమావేశంలో కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పురస్కారం అందుకున్న ఉద్యోగులతో సంక్షేమ సంఘం ప్రతినిధులు

రైల్వే మహిళా ఉద్యోగులకు సత్కారం

చిలకలగూడ, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే మహిళా శిశు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఎంపిక చేసిన 70మంది మహిళా ఉద్యోగులను శాలువతో సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. చిలకలగూడ విద్యావిహార్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఆర్.శ్రీలత, ప్రధాన కార్యదర్శి మంజు మిశ్రా, కోశాధికారి బినితా సిన్హా మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.

పెళ్లి చేసుకుంటానని.. డబ్బు తీసుకొని మోసం

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): ప్రేమించానని... పెళ్లి చేసుకుంటానని... నమ్మించి డబ్బు తీసుకొని యువతిని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణానగర్‌కు చెందిన మహిళ స్థానికంగా ఉండే ఓ షోరూంలో పనిచేస్తుండగా 2018లో సతీష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజులకు ఇద్దరూ సెల్‌ఫోన్ నెంబర్లు మార్చుకున్నారు. అదే ఏడాది చివరిలో సతీష్ ప్రేమిస్తున్నానని... పెళ్లి చేసుకుంటానని... నమ్మించాడు. ఇద్దరూ తరుచూ కలిసి తిరిగేవారు. 2022లో వ్యాపార నిమిత్తం కర్ణాటక వెళ్తున్నట్టు చెప్పి సతీష్ వెళ్లిపోయాడు. గతేడాది ఫోన్ చేసి తాను మరొకరిని పెళ్లి చేసుకుంటున్నట్టు చెప్పాడు. ఆమె ఎంత బతిమాలినా ఒప్పుకోలేదు. దీంతో బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించింది. పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతో పాటు రూ.1.50లక్ష తీసుకున్నాడని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): మద్యంతాగి వాహనం నడిపాడు.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించి హంగామా సృష్టించిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. టోలిచౌకీ ట్రాఫిక్ ఎస్ఐ ప్రేంరాజ్ ఈనెల 8న టోలిచౌకిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి తనిఖీలు జరుగుతున్న యాభై మీటర్లకు ముందే వాహనం ఆపాడు. పోలీసులు గమనించి అతడి వద్దకు వెళ్లి శ్వాసపరీక్ష చేసేందుకు ప్రయత్నించగా సహకరించలేదు. హంగామా సృష్టించాడు. అతడి వాహనం నెంబర్ తనిఖీ చేయగా గతంలో రాష్ డ్రైవింగ్ కేసులు ఉన్నట్టు తేలింది. పేరు, వివరాలు అడిగితే సహకరించకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించాడు. దీంతో ఎస్ఐ 100 డయల్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా ఫిలింనగర్ పోలీసులు అక్కడికి చేరుకొని వాహనదారుడిని అదుపులోకి తీసుకున్నారు. శ్వాస పరీక్ష చేయగా మద్యం తాగినట్టు తేలింది. విధులకు ఆటంకం కలిగించినందుకు అతడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బులు అడిగినందుకు దాడి చేసిన వృద్ధుడు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): పండ్లు అప్పుగా తీసుకుని డబ్బులు అడిగినందుకు దాడికి పాల్పడిన వృద్ధుడిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కార్మికనగర్‌కు చెందిన మహ్మద్ అజార్ పండ్ల వ్యారి. మూడు రోజుల క్రితం అబ్దుల్ నవీద్(62) పండ్లు తీసుకొని వెంటనే డబ్బులు ఇస్తానని చెప్పి వెళ్లాడు. ఈనెల 8న మధ్యాహ్నం 1.40 గంటలకు కార్మికనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న కేఫ్‌లో అబ్దుల్ నవీద్ కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో అక్కడకు వెళ్లిన అజార్ డబ్బులు అడుగగా... డబ్బులు ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ.. అజార్‌పై ఆ వృద్ధుడు దాడి చేసి అంతటితో ఆగకుండా పక్కనే ఉన్న పండ్ల దుకాణంలో చాకు తీసుకొచ్చి అజార్ భుజాలపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. దీంతో అజార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చని అందాలు


లోటస్‌పాండ్‌లోని సరస్సు

- వేసవిలో కూడా చల్లటి గాలి
- ఆహ్లాదంగా లోటస్ పాండ్ పార్క్
- ప్రవేశం ఉచితం

ఎత్తైన కొండలు... వాటిని ఆనుకొని నిర్మించబడ్డ ఇళ్లు.. వీటికి సరిగ్గా మధ్యలో నీటి కొలను.. చుట్టూ పచ్చని చెట్లు.. ఎటు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణమే కనిపిస్తుంది. ఇదేదో హిల్ స్టేషన్ అనుకునేలా ఉంది. ఇది నగరం నడిబొడ్డున ఉన్న లోటస్ పాండ్ అందాలు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-12 ఎమ్మెల్యే కాలనీలో ఉన్న లోటస్ పాండ్ పచ్చటి వాతావరణాన్ని నెలవుగా మారుతోంది. మండు వేసవిలో కూడా ఇక్కడి వాతావరణం చల్లగా ఉంటుంది. ప్రకృతి అందాలు ఆస్వాదించేందుకు ఎంతో మంది సందర్శకులు ఇక్కడకు వస్తుంటారు. చుట్టూ ఖరీదైన భవంతులు వాటికిమధ్యలో అందంగా కనిపించే ఈ పార్కు బంజారాహిల్స్‌కు మరింత అందాలను తెచ్చిపెడుతుంది.

బంజారాహిల్స్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఒకప్పుడు కొండ చరియల ప్రాంతం. ముఖ్యంగా ఎమ్మెల్యే కాలనీలో ప్రస్తుతం పార్కు ఉన్న ప్రాంతంలో చుట్టూ ఎత్తైన గుట్టలు ఉండేవి. వర్షం పడినప్పుడు ఆ గుట్టల మీది నుంచి నీటితో ఇక్కడ కొలను ఏర్పడింది. కొండలను ఆనుకొని అందమైన భవంతులు నిర్మాణం అయ్యాయి. పర్యావరణ పరిరక్షణలో భాగం గా కొలను చుట్టూ ఓ పార్కు అభివృద్ధి చేయాలని అప్పటి పాలకులు నిర్ణయించారు. దాదాపు 30 ఎకరా ల స్థలం సేకరించారు. 1999లో పార్కు పనులు మొదలయ్యాయి. 2001లో దీన్ని సందర్శకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. చలికాలం మొదలు కాగానే కొలనులో తామర పువ్వులు అధికంగా పూస్తుండడం గమనించి జీహెచ్ఎంసీ ఈ పార్కుకు లోటస్ పాండ్ అని నామకరణం చేసింది.


సేద తీరేందుకు ఏర్పాటు చేసిన షెడ్డు,


అందమైన వాకింగ్ ట్రాక్

ప్రకృతి సోయగం

పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఇక్కడ సకల సదుపాయాలు కల్పించారు. పర్యావరణానికి ఏ మాత్రం ఆటంకం వాటిల్లకుండా ఉన్న సహజ వనరులను పచ్చని లోగిళ్లుగా మార్చారు. వాకర్స్ కోసం 1.2కిలో మీటర్ల పొడువు వాకింగ్ పాత్ ఏర్పాటు చేశారు. వాకింగ్‌పాత్‌కు రెండు వైపులా పచ్చటి చెట్లు ఆహ్లాదాన్ని ఇస్తుంటాయి. అడవికి వెళ్లిన అనుభూతిని పంచుతుంది. మధ్య మధ్యలో చెక్క బ్రిడ్జిలు, కర్రలతో తయారు చేసిన షెడ్లు వంటి పార్కుకు అదనపు అందాలను తెచ్చిపెడుతున్నాయి. వర్షపు నీటితోనే కొలను నింపుతారు. వేసవిలో కూడా నీరు అలాగే ఉంటుంది. వర్ష కాలం పూర్తయిన తరువాత పార్కు అందాలు మరింత అద్భుతంగా ఉంటాయని సందర్శకులు చెబుతున్నారు. పార్కు చివరలో గుబురు గుబురు చెట్లతో చిట్టడివి వచ్చిన అనుభూతి కలుగుతుందంటే ఆశ్చర్యపోనవసరం లేదు.

ఎలా చేరుకోవాలంటే

లోటస్‌పాండ్‌కు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ మీదుగా వెళ్ల వచ్చు. బస్సులో ఎమ్మెల్యే కాలనీ వరకు వచ్చి అక్కడినుంచి కొద్ది దూరం వెళ్తే పార్క్‌కు చేరుకోవచ్చు. రోజూ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పార్క్ తెరిచి ఉంటుంది. ప్రవేశ రుసుము ఉచితం. ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేసుకునే వసతి ఉంది. మరి ఆలస్యం చేయకుండా పిల్లలను తీసుకొని లోటస్ పాండ్ చూసేందుకు బయలుదేరండి.!

వలస పక్షులు ఇక్కడకు వస్తుంటాయి

సీజన్ బట్టి వలస పక్షులు పార్కుకు వస్తుంటాయి. నీటి కొలను వద్ద చెట్లపై సేద తీరుతుంటాయి. లిటిల్ గ్రెబి, కామన్ కూట్, వైట్ వాగ్‌టైల్, లిటిల్ ఎగ్రెట్, పైడ్ కింగ్ ఫిషర్, కామన్‌మూన్‌హెన్, సన్‌బర్డ్స్ తదితర జాతుల పక్షులు కనువిందు చేస్తుంటాయి. అంతేకాదు వేప, కస్టర్ ఆపిల్, బాంబూ, సింగపూరే చెర్రి, ఆస్ట్రేలియన్ తుమ్మ వంటి చెట్లు ఇక్కడ కనిపిస్తాయి. చెట్లు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ జీహెచ్ఎంసీ బోర్డులు ఏర్పాటు చేసింది.

ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364